# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 19 పేజీలు - 6 శుక్రవారం 13 డిసెంబర్ 2024


## పార్టీ కోసం పని చేసిన వారిని పట్టించుకోరా?

- తమకు సమాచారం ఇవ్వకుండానే ఫైనల్ చేస్తారా?
- సొంత పార్టీ నేతలపై జగ్గారెడ్డి ఆగ్రహం

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 12 :** పార్టీ కోసం పని చేసిన వారిని, ఎన్నికల్లో గెలిచేందుకు కృషి చేసిన వారిని ఎవరూ పట్టించుకోరా? అని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సొంత పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐసీసీ కార్యదర్శి విష్ణు, దీపాదాస్ మున్షిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో తాము సీనియర్లమని, తమను సంప్రదించకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. కొత్త వారికి ప్రాధాన్యత ఇచ్చే విషయం ఖరారయ్యే వరకు తమకు సమాచారం ఇవ్వరా? అని నిలదీశారు. పార్టీ కోసం పని చేసిన వారిని, ఎన్నికల్లో గెలిచేందుకు కృషి చేసిన వారిని పట్టించుకోవాలన్నారు. అసలు విష్ణు ఏఐసీసీ కార్యదర్శిగా ఉన్నారా? లేక వేరే రాష్ట్రానికి వెళ్లిపోయారా? అని నిలదీశారు.



## సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో సీఎం భేటీ
- రాహుల్ గాంధీతో భేటీ అయ్యే అవకాశం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 12:** సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఆయన పలువురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్? రెడ్డితో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?ను కూడా రేవంత్ రెడ్డి కలిశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్? పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీతో పాటు సీనియర్? నేతలను కూడా ఆయన కలిసే అవకాశం ఉంది. పీసీసీ కార్యవర్గం ఎంపిక, మంత్రివర్గ విస్తరణ అంశాలపై అధిష్ఠానంతో చర్చించే ఛాన్స్ ఉంది. రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్? ఎంపీలతో ఇవాళ రాత్రి రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించి పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్




- జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు సిద్ధమైన కేంద్రం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 12:** జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్ %శీ% పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లు పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో వివరాలు 2లో

## మంత్రివర్గ విస్తరణపై హైమాండ్‌దే నిర్ణయం

- మల్లు భట్టి విక్రమార్క




## ఛతీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

- 12 మంది మావోయిస్టులు మృతి




## రైతుకు బేడీలు వేయడం అమానవీయం



- రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనం
- లగచర్ల రైతులకు అండగా ఉంటాం
- గవర్నర్ కూడా అంశంపై విచారణకు ఆదేశించాలి

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 12 :** గుండెపోటుకు గురయిన లగచర్ల గిరిజన రైతు హీర్యా నాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం, రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. జైలులో ఉన్న రైతు బిడ్డ హీర్యా నాయక్‌కు నిన్న గుండెల్లో నొప్పి వస్తే.. వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబసభ్యులకు చెప్పకుండా, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. ఆస్పత్రికి తరలించకుండా.. చికిత్స అందించకుండా అమానవీయంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్ గుండెపోటుకు గురవగా అతడిని బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ఖండిస్తూ హైదరాబాద్‌లోని నంది నగర్‌లో ఉన్న తన నివాసంలో కేటీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తోందని.. బేడీలు వేసి వివరాలు 2లో

## జైలులో గుండెపోటుకు గురయిన లగచర్ల రైతు

- బేడీలతోనే లగచర్ల రైతు ఆస్పత్రికి తరలింపు
- తెలంగాణ పోలీసులు మరో దారుణం
- ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ పార్టీ
- ఘటనపై పోలీసులపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరిక




## కోర్టులో మతపరమైన పిటిషన్ల నిరాకరణ

- మతపరమైన స్థలాలపై వ్యాజ్యాలను స్వీకరించకూడదు
- పెండింగ్ కేసులపైనా తీర్పులు ఇవ్వొద్దు!
- దిగువ న్యాయస్థానాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు






## పొరపాట్లకు తావులేకుండా సర్వే

- ఈనెల 31లోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి
- ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం
- సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం
- కలెక్టర్‌లతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్
- మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ
- ఇందిరమ్మ ఇండ్లపై ప్రభుత్వం వేగంగా అడుగులు
- దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధింపు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 12 :** ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కలెక్టర్‌ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధించిన మంత్రి.. పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలు 2లో

## ఛతీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

- 12 మంది మావోయిస్టులు మృతి



**తొలి అక్షరం/బస్తర్, డిసెంబర్ 12:** ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు.

## జైలులో గుండెపోటుకు గురయిన లగచర్ల రైతు

- బేడీలతోనే లగచర్ల రైతు ఆస్పత్రికి తరలింపు
- తెలంగాణ పోలీసులు మరో దారుణం
- ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ పార్టీ
- ఘటనపై పోలీసులపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరిక



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 12:** తెలంగాణలో లగచర్ల రైతుల పోరాటం తీవ్ర రాజకీయ పరిణామాలకు దారి తీసిన విషయం తెలిసిందే. అయితే అధికారులపై దాడికి పాల్పడ్డారనే ఆరోపణలతో ఆ గ్రామ రైతులను అరెస్ట్ చేసి జైలులో ఉంచిన విషయం తెలిసిందే. వారికి సంబంధించి కేసు విచారణలో ఉంది. అయితే దాడి నెపంతో అమాయక రైతులపై పోలీసులు క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికే లగచర్లలో బీభత్సం సృష్టించిన పోలీసులు తాజాగా మరో దారుణానికి పాల్పడ్డారు. అనారోగ్యానికి గురయిన లగచర్ల రైతును బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం సంచలనంగా మారింది. పోలీసుల చర్య రాజకీయ దుమారం రేపింది. ఆ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేయగా.. ప్రతిపక్షాలు మండిపడుతుండడంతో ముఖ్యమంత్రి స్పందించి సంబంధిత పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలోని రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటుపై తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో రైతులు తీవ్రంగా వ్యతిరేకించిన సమయంలో అధికారులను ఘెరావ్ చేశారు. అధికారులపై దాడికి పాల్పడ్డారనే కారణంతో అమాయక రైతులను అరెస్ట్ చేశారు. కొందరు సంగారెడ్డి రెడ్డి జైలులో ఉండగా.. మరికొందరు ఇతర జైళ్లల్లో ఉన్నారు. తాజాగా అరెస్టయిన రైతుల్లో ఇద్దరు అనారోగ్యానికి గురయ్యారు. సంగారెడ్డి జైల్లో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్‌కు గుండె నొప్పి వస్తే ఆ సమాచారం బయటకు రాకుండానివ్వకుండా ఆస్పత్రికి తరలించారు. లగచర్ల రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులను సీఎం ఆరా తీశారని సమాచారం. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని అధికారులను నిలదీసినట్లు తెలుస్తోంది. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరించారని సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, హరీశ్ రావుతోపాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తదితరులు ఈ సంఘటనను ఖండించారు.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు నిరసన సెగ

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 12:** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు మరోసారి నిరసన సెగ తగిలింది. తాండూర్ లోని గిరిజన బాలికల వసతి గృహంలో బాలికలకు వైద్య చికిత్స పరిశీలనకు జిల్లా కలెక్టర్ వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతరేకంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. అనారోగ్యానికి గురైన బాలికలకు ఆసుపత్రిలో చికిత్స అందించాలని బీఆర్ఎస్ నేతలు కోరారు. మూడు రోజుల క్రితం వసతిగృహంలో 16 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్

(మొదటి పేజీ తరువాయి)

సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ చెప్పింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా.. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే.. 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉన్నది.జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే లాజిస్టిక్స్ సమస్య అడ్డంకిగా మారుతున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. ఈవీఎం యంత్రాలతో పాటు వందశాతం వీవీప్యాట్స్ అందుబాటులో ఉంచడం అనేది పెద్ద సమస్యని అంటున్నారు. ఎన్నికల సామగ్రిని భద్రపరుచడానికి తగినన్ని గోడౌన్ల కూడా సమస్యగా మారింది. 15 ఏండ్లకోసారి ఈవీఎంలను మార్చాల్సి ఉంది. ఈవీఎంలలో 40% వరకు డెడ్‌లైన్ దాటినవేనని నిపుణులు చెబుతున్నారు. 2009 లోక్‌సభ ఎన్నికలకు వెయ్యి 115 కోట్లు, 2014లో 3వేల 870 కోట్లు ఖర్చు అయితే.. 2019లో ఈ ఖర్చు పది వేల కోట్ల రూపాయలకు పెరిగినట్లు అంచనా. ఇక శాసనసభ ఎన్నికల నిర్వహణను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఒక్కొక్క రాష్ట్రానికి రూ. 250 కోట్లు ఖర్చవుతుందనుకుంటే, మొత్తం 28 రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభ ఎన్నికలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు కలిపి అయ్యే ఖర్చు పెద్దమొత్తంలో ఉండబోతోంది. జమిలి వల్ల లాభాలు చూస్తే.. తరచూ వచ్చే ఎన్నికల కోడ్ వంటి అడ్డంకులు తప్పడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వాలు దృష్టిసారించవచ్చు. ఎన్నికల వ్యయం, సిబ్బంది వినియోగం, నిర్వహణ భారం తగ్గుతుంది. ఓటింగ్ శాతం పెరుగుతుంది. ఒకేసారి ఎన్నికల నిర్వహణతో ఓటు వేయడానికి ప్రజలు తరుచూ వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉత్పాదకత పెరుగుతుంది.నష్టాలు కూడా ఉన్నాయి. భారత్ వంటి అత్యధిక జనాభా కలిగిన దేశంలో ఒకేసారి ఎన్నికలు కష్టం. పారదర్శకతపై అనుమానాలు కలుగొచ్చు. జమిలిపై రాజ్యాంగంలో ప్రస్తావన లేదు కాబట్టి, ఇప్పటికైతే ఇది రాజ్యాంగ విరుద్ధం. గడువులోపే ప్రభుత్వాలు పడిపోతే జమిలి లక్ష్యమే దెబ్బతింటుంది. అవిశ్వాసం ఎదుర్కొనే ప్రభుత్వాల విషయంలోనూ ఇది జరుగొచ్చు. జమిలితో జాతీయ పార్టీలకు మేలు జరుగొచ్చు. జాతీయ అంశాల ఆధారంగా అసెంబ్లీకి కూడా ప్రజలు ఓటేస్తే, ప్రాంతీయ పార్టీలు ఎన్నికల్లో దెబ్బతినే ప్రమాదం ఉంది. జమిలి నిర్వహణకు భారీగా సిబ్బంది, ఈవీఎంలు, వీవీప్యాట్లు అవసరం.

# రైతుకు బేడీలు వేయడం అమానవీయం

(మొదటి పేజీ తరువాయి)

అవమానించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా లగచర్ల రైతులకు తాము అండగా ఉంటామని ప్రకటించారు. 'హీర్యా నాయక్‌తోపాటు లగచర్ల రైతులు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం బాగాలేదని.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి' అని కేటీఆర్ వివరించారు. రైతుబిడ్డకు బేడీలు వేసి అన్యాయంగా.. అమానవీయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకువచ్చింది. స్ట్రెచర్‌పై.. అంబులెన్స్‌లో తీసుకురావాల్సిన మనిషిని బేడీలు వేసి తీసుకువచ్చారు. ఇంతటి దుర్మార్గమైన అమానవీయమైన ప్రవర్తన క్షమార్హం కాదు' అని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. 'ఇలా చేయడం రాజ్యాంగంలోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే. కొత్త క్రిమినల్ చట్టం బీఎన్ఎస్ఎస్ ప్రకారం కూడా.. పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం అండర్ ట్రావెల్స్ ఖైదీల హక్కులను హరించడమే' అని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. 'హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించాలి. గవర్నర్ కూడా ఈ అంశంపై విచారణకు ఆదేశించాలి' అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. 'రైతులను వేధిస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం జైపూర్‌లో విందులు.. వినోదాలలో జల్సాలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారు. కానీ తెలంగాణ గిరిజన రైతులు మాత్రం జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు' అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి హృదయం ఉంటే గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే కేసులు రద్దు చేయాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 'మేము చెప్పిందే నడవాలని అహంకారంతో రేవంత్ రెడ్డి ఆయన సోదరులు గిరిజన రైతన్నల ప్రాణాలు తీస్తున్నారు' అని ఆరోపించారు. 'నా మాట వినలేదు అనే ఏకైక కారణంతోనే లగచర్ల రైతులపై రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు' ని తెలిపారు. బేషజాలకు పోకుండా గిరిజన రైతులపై అక్రమ కేసులను వెనక్కి తీసుకొని జైలు నుంచి విడిపించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. 'రేవంత్ రెడ్డి మాత్రం కక్షపూరితంగా రైతులపై కేసులు పెట్టించారు. ఆయన అహంకారం దెబ్బతిన్నదని, ప్రతిష్టకు తీసుకొని అదే రోజు 17 మంది రైతన్నలను అరెస్ట్ చేయించారు' అని గుర్తుచేశారు. అదుపులోకి తీసుకున్న రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ టార్చర్ చేశారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

# మంత్రివర్గ విస్తరణపై హైమాండ్‌దే నిర్ణయం: మల్లు భట్టి విక్రమార్క

**తొలి అక్షరం/ఢిల్లీ,డిసెంబర్ 12 :** మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు మల్లు భట్టి విక్రమార్క గురువారం ఢిల్లీలో అల్పాహారం ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఢిల్లీలో ఈరోజు రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందనిమల్లు భట్టి విక్రమార్కతెలిపారు. తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డమని అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డైట్



చార్జీలు పెంచామని తెలిపారు. డిసెంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# కోర్టులో మతపరమైన పిటిషన్ల నిరాకరణ

- మతపరమైన స్థలాలపై వ్యాజ్యాలను స్వీకరించకూడదు
- పెండింగ్ కేసులపైనా తీర్పులు ఇవ్వొద్దు!
- దిగువ న్యాయస్థానాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు

**తొలి అక్షరం/ఢిల్లీ,డిసెంబర్ 12 :** దేశ వ్యాప్తంగా పలుచోట్ల వివిధ ప్రార్థనా స్థలాల్లో నిర్వహిస్తున్న సర్వేలు ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తున్న తరుణంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వేలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏ కోర్టులోనూ ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించిన పిటిషన్లు తీసుకోరాదని, అలాగే ఎలాంటి ఆదేశాలు జారీ చేయరాదని స్పష్టం చేసింది. ప్రార్థనా స్థలాల చట్టం–1991కి సంబంధించి అనుకూలంగా, ప్రతికూలంగా దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించి బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఆయనతోపాటు వివిధ పార్టీల నాయకులు జితేంద్ర అహ్వాద్, శరద్‌పవార్, మనోజ్ కుమార్ ఝా తదితరులు కూడా వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటన్నింటిపై నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. కేంద్రం ప్రతిస్పందన తర్వాత ఇతర పార్టీలు రీజాయిండర్ దాఖలు చేయటానికి మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఆ తర్వాతే ఈ విషయంపై విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా ఈ అంశానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల్లోనూ ఎలాంటి తీర్పులు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వరాదని అన్ని జిల్లా కోర్టులు, హైకోర్టులను దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశించింది. ఈ సందర్భంగా జ్ఞానవాపి, మధుర షాహీ ఈద్గా, సంభల్ మసీదు అంశాలను ప్రస్తావించింది. కేంద్రం తన స్పందనను తెలియజేసే వరకు ఈ అంశంపై నిర్ణయం తీసుకోలేమని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది.1991 ప్రార్థనా స్థలాల చట్టం ఏదైనా ప్రార్థనా స్థలాన్ని మార్చటాన్ని నిషేధిస్తుంది. అయితే 1947 ఆగస్టు 15న ఉన్న ఏ ప్రార్థనా స్థలం ఏదైనా అలాగే కొనసాగేందుకు అనుమతిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రార్థనా స్థలాల చట్టం 1991ని పరిశీలిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. అయితే విచారణ చేయకుండా ఆదేశాలు జారీ చేయరాదంటూ ఇచ్చిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను హిందువుల తరఫున న్యాయవాదులు వ్యతిరేకించారు.



# పొరపాట్లకు తావులేకుండా సర్వే

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలన, సామాజిక సర్వే తదితర అంశాలపై సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు మంత్రి. ఈకార్యక్రమంలో సీఎం సలహాదారు, సీఎస్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31 లోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దీనికి సంబంధించి ప్రతి 500 మందికి ఒక సర్వేయర్‌ను నియమించుకోవాలన్నారు. సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ముందు రోజు రాత్రే ప్రజలకు సమచారం ఇవ్వాలని.. స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. దరఖాస్తుల విషయంలో పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్‌లు సమీక్షించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు మంత్రి.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియని.. ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నట్లు కలెక్టర్లకు మంత్రి పొంగులేని సూచించారు.

# కోర్టుకు హాజరు కాలేకపోతున్నా మరో తేదీ ఇవ్వండి

- నాగార్జున 'పరువు నష్టం కేసు'లో కోర్టుకు తెలిపిన కొండా సురేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 12:** సినీ నటుడు నాగార్జున వేసిన పరువు నష్టం కేసులో తాను కోర్టుకు హాజరుకాలేకపోతున్నానని, మరో తేదీ ఇవ్వాలని తెలంగాణ మంత్రి కొండా సురేఖ కోర్టును కోరారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను వాయిదా వేసింది. తనపై చేసిన వ్యాఖ్యలకు గాను నాగార్జున మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసులో మంత్రికి ఇదివరకే కోర్టు సమన్లు జారీ చేసింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది.అయితే మంత్రిగా వివిధ కార్యక్రమాల కారణంగా సురేఖ విచారణకు హాజరు కాలేకపోతున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరో తేదీ ఇస్తే హాజరవుతారని కోర్టుకు తెలిపారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది.

# ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దు

- సైబర్ మోసాల పైన అవగాహన కార్యక్రమం
- ముఖ్యఅతిథిగా రిసోర్స్ పర్సన్‌గా రాజేంద్రప్రసాద్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 12:** ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని రిసోర్స్ పర్సన్‌గా రాజేంద్రప్రసాద్ సూచించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూర్ నందు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డిఆర్ రాములు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిసోర్స్ పర్సన్ గా రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్




మాట్లాడుతూ.ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ మోసాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా ఫేక్ కాల్స్ వస్తే స్పందించకూడదని అని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాల్య నాయక్, అధ్యాపక బృందం, రవీందర్ రెడ్డి, నగేష్,వెంకన్న, మరియు నాన్ టీచింగ్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో కష్టపడే వారికీ తగిన గుర్తింపు ఉంటుంది

- అందరూ సమన్వయంతో పని చేయాలి
- స్థానిక ప్రజల సమస్యలు విని, ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి దృష్టికీ తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తా
- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రేడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 12:** పార్టీలో కష్టపడే వారికీ తగిన గుర్తింపు ఉంటుందని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రేడ్డి అన్నారు. గురువారం దేవరుప్పుల మండలం (పొట్టి గుట్ట తండా) గ్రామంలో స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి పర్యటిచి, గ్రామ స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్ని,పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసినా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రేడ్డి ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డీ మాట్లాడుతూ.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో







అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ తెలిపారు,ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు.స్థానిక ప్రజల సమస్యలు విని, ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి దృష్టికీ తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని తెలిపారు.బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, సీనియర్ నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోమనాథుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 12:** పాలకుర్తి పట్టణంలోని గురువారం స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలోని సోమనాథుడికి,వేద పండితుల మంత్ర మంత్ర ఉత్సరణల మధ్య భక్తి శ్రద్ధలతో,అభిషేకాలు చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రేడ్డి ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డీ మాట్లాడుతూ..దేవుడుని దర్శించుకోవడం సంతోషంగా వుంది అని తెలిపారు,దేవుడు నియోజకవర్గా ప్రజలకు మరింత రెట్టించిన ఉత్సాహంతో సేవచేసే శక్తి సామర్ధలను ప్రసాదించాలని,నియోజకవర్గ ప్రజలకు పాడి పంటలు సమృద్ధిగా పండి సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోముఖ్య నాయకులు, ఆలయ అర్చకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన




**తొలి అక్షరం/చెన్నారావుపేట, డిసెంబర్ 12:** చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్లో జీరో వన్ జీరో పద్దు ద్వారా ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని అదేవిధంగా నోషనల్ ఇంక్రిమెంట్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను ప్రొవైడ్ చేయాలని అమీనాబాద్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేయడం జరిగింది. హెల్త్ కార్డులు మరియు కారుణ్య నియామకాలు లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి ప్రభుత్వం మోడల్ స్కూల్ ల పట్ల స్పందించి వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని అమీనాబాద్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పి .ఎం .టి.ఏ టిఎస్ మరియు టి .ఎం .ఎస్ .టి .ఎ బాధ్యులు జి .సురేష్ ,ఎస్ .మహేందర్ నల్లతీగల యాకయ్య ,యాకూబ్ సూరిబాబు,పి. సుధాకర్ జిల్లా బాధ్యులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 12:** చెన్నారావుపేట మండలంలోని పుప్పాల రజిత-ప్రదీప్ రెడ్డి పుత్రిక మను శ్రీ-ప్రణీత్ రెడ్డి ల పెళ్లి వేడుకలు నర్సంపేట సత్యం ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగిన ఈ పెళ్లి వేడుకకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను నిండు మనసుతో అక్షింతలు వేసి ఆశీర్వదించినారు.బాల్నే వెంకన్న, యువ నాయకుడు కంది కృష్ణ చైతన్య రెడ్డి, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మాజీ జెడ్పి కో ఆప్షన్ ఎండి రఫీ, మాజీ ఎంపీటీసీ కేశవరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, పర్ష రవి కిరణ్, సుదర్శన్ గౌడ్‌లు పాల్గొన్నారు.

## బండి యాకమ్మ కుటుంబానికి దినకర్మకు 50 కేజీల బియ్యం అందజేత

- మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూక్యా.ప్రవీణ్ నాయక్
- మనసున్న మహానీయుడు అందరి మనుసులను అర్థం చేసుకునే నాయకుడు భూక్యా. ప్రవీణ్ నాయక్




**తొలి అక్షరం/బయ్యారం, 12:** మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం లోని గంధంపల్లి కొత్తపేట గ్రామంలో ఉన్నటువంటి ముదిరాజులు కుటుంబానికి చెందిన బండి యాకమ్మ భర్త గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించడం జరిగింది, అతని దశ దిన కర్మలకు కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ సహకారంతో ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కొండ.సంతోష్ కొలిపాక రవి.బుర్ర దుర్గారావు,పుల్లూరి బాలరాజు, భూక్యా.శ్రీను, బొబ్బిలి నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాబా ఆలయంలో వైభవంగా పెనుగంచిప్రోలు తిరుపతమ్మ తల్లి- గోపయ్య స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం

**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో,డిసెంబర్ 12:** పెనుగంచిప్రోలు దేవస్థానం వారు తిరుపతమ్మ తల్లి – గోపయ్య స్వామి వార్ల విగ్రహాలను రథంపై పురోహితుల ద్వారా పంపించారని ఖమ్మం పట్టణంలోని గాంధీ చౌక్ శ్రీ షిరిడి సాయిబాబా మందిర్ ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్ల విగ్రహాలకు ఘనంగా స్వాగతం పలుకుతూ.. ఊరేగింపుతో మొదటిసారిగా గాంధీ చౌక్ శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో కి తీసుకొని వచ్చి అంగరంగ వైభవంగా కళ్యాణం చేయడం జరిగిందని అన్నారు . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారని తెలిపారు . అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





# 14న జాతీయ మెగాలోక్ అదాలత్

- రాజీయే రాజమార్గం
- లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

**తొలి అక్షరం/కేసముద్రం డిసెంబర్ 12:** ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ తెలిపినారు. ,ఆని కేసముద్రం ఎస్సై మురళి రాజు ఒక ప్రటకంలో తెలిపారు, ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని ఎస్పీ గారు తెలియజేయడం జరిగింది.



# ఆర్.బి.ఐ సహకారంతో ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం




**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 12:** వరంగల్ జిల్లా, అలంఖాని పేట గ్రామపంచాయతీ ఆవరణంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం సోమవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్స్డ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం ఐ. ఓ. బి. బ్యాంక్ ఆర్. డి. ఓ. రమేష్ చైర్మన్ శోభారాణి లు మాట్లాడుతు సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మధు, మాజీ వైస్ ఎం. పి. పి. శ్రీనివాస్ మరియు సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, మహిళా సంఘ ప్రతినిధులు వి. ఓ.లు అనిత, సావిత్రి, సి. ఎ. లు రవీందర్, రంజిత్ సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్వాసితులు ఇంటి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

- కాలనీలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు కృషి
- నగరంలోనే అత్యంత విలువైన ప్రాంతంగా రఘునాథపాలెం మండలం అభివృద్ధి
- రైల్వే మూడవ లైన్ ఏర్పాటుతో భూములు కోల్పోయిన వారికి ఇళ్ల పట్టాలను అందించిన మంత్రి



**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో,డిసెంబర్ 12:**రైల్వే మూడవ లైన్ క్రింద ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులు, వారికి కేటాయించిన ఇండ్ల స్థలాలలో ఇంటి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, వారికి అవసరమైన అన్ని రకాల మౌళిక వసతులు కల్పించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.రైల్వే మూడవ లైన్ ఏర్పాటుతో భూములు కోల్పోయిన వారికి గురువారం మంత్రి, రఘునాథపాలెం మండలం వెంకటాయపాలెంలో ఇళ్ల పట్టాలను అందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైల్వే 3వ లైన్ క్రింద పూర్తిగా ఇండ్లను కోల్పోయిన 58 మందికి వెంకటాయపాలెంలో 75 గజాల చొప్పున ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని, వీరికి పట్టాలతో పాటు ఇంటి విలువ పరిహారం కూడా అందించామని అన్నారు. నిర్వాసితులు ప్రభుత్వం అందించిన ఇంటి పట్టాలతో ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని, వీరికి అవసరమైన త్రాగు నీటి సరఫరా, డ్రైనేజ్, విద్యుత్తు మొదలగు మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అమరావతి వెళ్ళే జాతీయ రోడ్డు, సర్వీస్ రోడ్డు ఈ ప్రాంతంలో వస్తాయని, ఇక్కడ భూములకు మంచి ధరలు పెరుగుతాయని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలు సమీపంలోనే నిర్మాణం అవుతున్నాయని, మీ పిల్లలు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందించిన పరిహారం సద్వినియోగం చేసుకుంటూ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని, ఇక్కడ సమీపంలోనే కలెక్టరేట్ ఉన్నదని, వైద్య కళాశాల, ఆసుపత్రి వస్తాయని, ఈ ప్రాంతం చాలా విలువ కలిగిన ప్రాంతం అవుతుందని అన్నారు. ఖమ్మం నగరంలోని నిరుపేదలకు ఇండ్లు ఇచ్చే బాధ్యత, రోడ్డు వెడల్పు వంటి కార్యక్రమాల్లో ఇళ్లను కోల్పోయే వారికి సైతం నగరం చుట్టూ మంచి స్థలాల్లో చూసి ఇంటి పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మున్సిపల్ కార్పోరేటర్లు తోట రాములు, కమర్తపు మురళీ, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసే బాధ్యత గురువులదే

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చంద్రుగొండ క్రాంతి హైస్కూల్లో సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థుల్లో ఉండేటువంటి సృజనాత్మకతను వెలికి తీసేటువంటి గురు తర బాధ్యత పాఠశాలలోని ఉపాధ్యాయులదే అని క్రాంతి హై స్కూల్ లో జరిగిన సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు ప్రథమ, ద్వితీయ ద్వితీయ, తృతీయ బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని,విద్యార్థి లోను ఏదో ఒక ప్రతిభ,సృజనాత్మకత ఉంటుంది,అట్టి సృజనాత్మకతను వెలికి తీసే గురు తర బాధ్యత పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల పైన ఉంటుంది. కనుక విద్యార్థి యొక్క సర్వతో ముఖాభివృద్ధి పాఠశాలోనే రూపుదిద్దుకోవడం జరుగుతుంది. పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థుల ను ఉద్దేశించి నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దపడతారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్ కొనియాడారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఏ, సదానందం , సిహెచ్,సూరయ్య బి,రమేష్ సిహెచ్, రాజమౌళి జి,సంపత్, పి,సుమన్, డి,శ్రీనివాస్, కే సుధాకర్, ఈ,మాధవి, రవళి,సౌజన్య,రమాదేవి,శిల్పా, పద్మా మేడం లు పాల్గొన్నారు.



# రామన్నగూడెం ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి

- తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా వినతి పత్రం అందచేత..
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న డిమాండ్...

**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 12:** నెల్లికుదురు మండలం రామన్న గూడెం గ్రామాల్లో ఇండ్ల స్థలాలు భూ పంపిణీ చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న డిమాండ్ చేశారు. గురు వారం తహసిల్ కార్యాలయం ముందు సిపిఎం ఆద్వర్యంలో ధర్నానిర్వహించి తహ సిల్దార్ కోడి చింతల రాజు కు వినతి పత్రం అందజేశారు.ఆనంతరం గునిగంటి రాజన్న విలేఖర్లతో మాట్లాడుతూ,నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామంలో గత 1998 ప్రభుత్వ హాయంలో ఇళ్ల స్థలాలు లేని పేదల కోసం ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని 60 మంది ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు ప్రభుత్వపరంగా పట్టాలు ఇచ్చి కాగితాలకే పరిమితం చేసి ఆ భూమిని పంపిణీ చేయడంలో రెవెన్యూ అధికారులు పూర్తి విఫలం చెందారని ఏ ప్రభుత్వం పరిపాలనకు వచ్చిన లబ్ధిదారులను మభ్యపెట్టి వారి వారి పబ్బం గడుపు కోవటం తప్ప లబ్ధిదారులను పాలకులు మోసం చేస్తున్నారని గత అనేకసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు లబ్ధిదారులు తమ గోడును వెళ్ళబోసుకున్న ఆ సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరి ధోరణి అవలంబించారని అన్నారు .ఇళ్లస్థలాల భూమి ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించి నా స్థానిక రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని తక్షణమే భూ అక్రమన చేసిన వ్యక్తిని రెవెన్యూ అధికారులు తక్షణమే తొలగించాలని ఆ భూమిని తాహసిల్దారు కార్యాలయం నుంచి పొందిన పట్టా కాగితం కలిగిన ప్రతి ఒక్కరికి పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు నాయకులు బాబు గౌడ్ లబ్ధిదారులు నరసయ్య మైసరాములు బండి సోమయ్య సైదమ్మ జయమ్మ ప్రభాకరు పద్మ వెంకటయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయి ముఖ్యమంత్రి కప్ సర్టిఫికెట్లు అందజేత

**- నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో స్థానిక విద్యోదయ హై స్కూల్ ఎంపీడీఓ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ముఖ్యమంత్రి కప్ పోటీలలో ఎంపికైన విద్యార్థులకు ముఖ్యఅతిథిగా విచ్చేసి సర్టిఫికెట్లు అందించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి కే, అనురాధ మండల రెవెన్యూ అధికారి రాజకుమార్, మండల పరిషత్ డెవలప్ ఆఫీసర్ వి,ప్రవీణ్ కుమార్, విద్యోదయ హై స్కూల్ కరస్పాండెంట్ చల్లా నాగార్జున రెడ్డి,పీఈటీ వెంకటేశ్వర్లు లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన దాసరి కుమారస్వామి కుమారుడు సందీప్-నికిత ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్,మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు ఎం డి అన్వర్ పాషా, గుంటుపల్లి ప్రభాకర్ రావు, ఎం డి అఫ్జల్,వడ్డే సూర్యనారాయణ,చల్లా వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రునికి బాసటగా తోచిన సహాయం



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి గ్రామంలో దుండి వేణు, తండ్రి వెంకటేశ్వర్లు చనిపోయి 10వ, రోజు సందర్భంగా ఎస్ఎస్సి బ్యాచ్ 2009-10 స్నేహితులు తమ వంతు సహాయంగా 15000 రూఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గాడుదుల రాజశేఖర్, శీలం గణేష్, ఛిద్రబోయిన అశోక్, బత్తిని రాంబాబు, కొలిపాక గణేష్, రాకం సురేష్, మంగ సతీష్, గుజ్జునూరి రాము, పిట్టల ప్రశాంత్, పిట్టల శ్రీనాథ్, కొలిపాక సందీప్, కొలిపాక శ్రీకాంత్, పులి మురళి, బోల్ల రాజు, బొల్లబోయిన శ్రవణ్, ఎండి సమీర్, చెక్క కోటి, సిరబోయిన శ్రవణ్ బాల్య మిత్రులు పాల్గొన్నారు.

# హ్యాట్సాఫ్ రావిరాల యువకిషోరం..!!

● అపహస్తం అందించడం లో యువకులకు సాటి లేరు.. ● వరద బాధితులమొదలు, కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోయిన బాధితుల వరకు.. ● దాతృత్వం చూపుతున్న యువకులు.. ● యువకులను అభినందిస్తున్న గ్రామస్తులు..









**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 12:** మనకెంటిలే అనుకునే ఈ రోజుల్లో ఆపదలో ఉన్నవారిని అదుకోవడమే తరువాయి,ఒక్క ఫోన్ కాల్ వాట్సాప్ మెసేజ్ చాలు మేము ఉన్నాం అంటూ యువతను మేల్కొల్పడం వారికి ఆర్థిక సహాయం చెయ్యడం లో ముందంజలో ఉంటున్నారు.వారే నెల్లికుదురు మండలం రావిరాల గ్రామానికి చెందిన యువకులు,ఉన్నత చదువులు ముగించుకొని ఉద్యోగ, వ్యాపార, వృత్తిలో స్థిరపడి భాగ్యనగరం,వరంగల్ వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ఉన్నఊరు కన్నతల్లి లాంటిదాని మమకారం తో ఆపద సమయంలో నేనున్నానంటూ భరోసా ఇస్తూ, ఇటీవల గ్రామాన్ని తూఫాన్ బీభత్సంతో అతలాకుతలం చేసింది.కట్టుబట్టలతో సర్వం కోల్పోయిన 300 మంది బాధితులకు నిత్యావసర వస్తువుల తో పాటు వారికి కావలసిన వంట సామాగ్రిని స్వచ్ఛంద సంస్థల సహకారంతో బాధితులకు అందజేయడంలో గ్రామానికి చెందిన యువకులు తమ దాతృత్వం ను చూపారు.కాగా "రావిరాల అభివృద్ధి సమితి,రావిరాల గ్రామ సమితి" పేర వాట్సప్ గ్రూప్ లో యువకులను మేల్కొలిపి పార్టీలకు అతీతంగా అందరూ సహాయం చేయండి అంటూ మెసేజ్ తో చైతన్య పరచి.కుటుంబాల్లో పెద్ద దిక్కును కోల్పోయిన నిరుపేద,వృద్యాప్య కుటుంబాలను ఆదు కుంటున్నారు.భవిష్యత్తులో గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులకు సైతం పై చదువులకు ఆర్థిక సహాయం చెయ్యడం జరుగు తుందని,గ్రామానికి చెందిన వద్ది కమలాకర్,బత్తిని పార్థసారథి,ఆకులయాకాంబ్రం, ఆరే ఐలయ్య, రాస యాకిరెడ్డి, మార్కరాములు చట్ట శ్రీకాంత్, కత్తుల ఏకాంతం,యువకులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఎంతైనా వీరి సేవా దృక్పథం దాతృత్వంనకు హట్సప్ చేయవలసిందే..

# మోడల్ స్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూసిన కాంగ్రెస్ నాయకులు

● ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య
● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్





**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 12:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల సమస్యలతో పాటు ఉపాధ్యాయుల సమస్యలు మరియు మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ నిర్వహించి స్వయంగా కాంగ్రెస్ పార్టీ నేతలు భోజనాన్ని రుచి చూశారు. గత పది సంవత్సరాలలో మేస్ చార్జీలు పెంచకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం లబ్ధిం చేకూరలేదని ప్రజా ప్రభుత్వం వచ్చాక మేస్ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనాన్ని రుచికరంగా అందిస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని అభాసపాలు చేసే విధంగా కొంతమంది బారాస నాయకులు విద్యాలయాల్లో గొడవలు సృష్టించడానికి తనిఖీల పేరిట ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. అసత్య ప్రచారాలు నిర్వహిస్తూ ప్రభుత్వాన్ని నిందించడానికి అహర్నిశలు బిఆర్ఎస్ పార్టీ నేతలు శ్రమిస్తున్నారని ఇది సరైనటువంటి పద్ధతి కాదని వారు హెచ్చరించారు. ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి హక్కు అని ఆ హక్కుల చాటున అసత్య ప్రచారాలను ప్రచారం చేయడం సరియైన రాజకీయం కాదని వారు తెలిపారు. త్వరలోనే ఆదర్శ పాఠశాలలో ఉన్న సమస్యలను డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ దృష్టికి తీసుకువెల్లి పాఠశాల అభివృద్ధికి మరింత తోడ్పాటు చేస్తామని వారు వైస్ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ రజినీకాంత్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ గ్రామ ప్రధాన కార్యదర్శి దోమల యాదగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసా యాకయ్య మండల యూత్ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్ యాదవ్ ఎస్సీ సెల్ నాయక్ గుండాల భిక్షం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గౌని యాదగిరి గద్ది రామ్ రెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు తయారీ యూనిట్‌ను కేటాయించినందుకు ప్రధాని, రైల్వే మంత్రికి ధన్యవాదాలు

● ఎఫ్ఎల్డిఐ జాతీయ అధ్యక్షులు,మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),డిసెంబర్12:** కాజీపేటలో రైలు తయారీ యూనిట్‌ను కేటాయించాలనే నిర్ణయానికి పూర్వ వరంగల్ జిల్లా ప్రజల తరపున ప్రధాని నరేంద్ర మోదీ కి కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తునట్లు ఎఫ్ఎల్డిఐ జాతీయ అధ్యక్షులు,మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు తెలిపారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ....కాజీపేటలో రైలు తయారీ యూనిట్ కి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి,రాజ్యసభ,శాసనసభ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.తమ ప్రాంతం అభివృద్ధి,పురోగతి పట్ల ఆయన నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు.అది మాత్రమే కాకుండా తమ ప్రాంత స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఒక అమూల్యమైన అవకాశం అని తెలిపారు.ఈ యూనిట్ స్థాపన అనేక ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది అని పేర్కొన్నారు.నైపుణ్యాభివృద్ధిని పెంపొం దిస్తుందనీ అభిప్రాయపడ్డారు. ఈ సంద్భంగా ప్రధాని కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.తమ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు పరిశ్రమలను ప్రోత్సహించడంలో నరేంద్ర మోదీ,ఆయన ముందుచూపు (విజన్) నాయకత్వం ఎంతో గొప్పవని కొనియాడారు.ఈ చొరవ వల్ల జిల్లాలో అనేక మంది జీవితాలపై మన దేశ రైల్వే రంగం పురోగతిపై చూపే సానుకూల ప్రభావం గురించి మేము ఉత్సాహంగా ఉన్నామన్నారు.



# తిరుపతి వెంకన్న సేవలో ఎమ్మెల్యే శంకరుడు

● ఏడుకొండలస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
● మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అభిమానులు




**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్12:** కలియుగ దైవం ఏడుకొండల స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయన అభిమానులు తరించారు.గురువారం శ్రీ వెంకటేశ్వర స్వామి నిజరూప దర్శనాన్ని చేసుకున్నారు.గురువారం తిరుపతి వెంకన్న స్వామి సన్నిధిలో వీర్లపల్లి శంకర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు అభిమానులు రాయికల్ శ్రీనివాస్, తుపాకుల శేఖర్, కావలి కృష్ణ, పసుల బుచ్చయ్య, లింగారెడ్డి గూడ అశోక్, అంబటి అంజి యాదవ్, కింది భాయ్ రవికుమార్, దేవగిరి నవీన్, బుడ్డ నరసింహ, నెహ్రు నాయక్, మంకాల శ్రీశైలం,ఆగిరి శేఖర్, నందిగామ శేఖర్, రాణా ప్రతాప్,రాజు, కిట్టు, శ్రీశైలం, సందీప్, మహేష్ ,వంశీ, పి ఎ శ్రీనివాస్, బుచ్చయ్య ,శీను, తదితరులు ఎమ్మెల్యే వెంట ఏడుకొండల స్వామి దర్శనాన్ని చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే ప్రోటోకాల్ దర్శనంతో పాటు ఆయనను వెంకన్న సన్నిధిలో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ దర్శనం అనంతరం మాట్లాడుతూ.. ఏడుకొండలస్వామిని దర్శించుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కార్యకర్తలు అభిమానులతో కలిసి వెంకన్న స్వామి మొక్కుబడి ఉన్నందుకు వారి వెంట వచ్చి స్వామిని దర్శించుకున్నట్లు తెలిపారు.

## రానున్న సర్పంచ్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్లు పరిశీలించిన ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు



**తొలిఅక్షరం/నర్సంపేట, డిసెంబర్ 12:** నర్సంపేటలో నియోజకవర్గ కేంద్రం లోని ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాబోవు సర్పంచ్ ఎన్నికల పోలింగ్ స్టేషన్లు పరిశీలన కోసం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ స్టేషన్లో ని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి పోలింగ్ స్టేషన్లు అనుకూలంగా ఎటువంటి విధంగా ఏర్పాట్లును చూడాలని ఏమైనా ఒకవేళ సమస్యత్మకంగా ఉన్నటువంటి పోలింగ్ స్టేషన్లు ఉంటే వాటిని మార్చి వేరే చోట పెట్టాలని. నిర్వహించాలని ప్రతి పోలింగ్ స్టేషన్లో పరిశీలించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు తన ఓటుహక్కును వినియోగించు కోనేల సౌకర్యాలు కల్పిస్తూ ఏర్పాట్లు ఉంటాయని తెలియజేశారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నాయకులు బుర్రి సాగర్ తొ పాటు వివిధ పార్టీల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అత్యవసర సేవల ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్



**తొలిఅక్షరం/నర్సంపేట, డిసెంబర్ 12:** చెన్నారావుపేట మండలానికి చెందిన నాంపల్లి సదయ్య, యాకలక్ష్మి ఏకైక పుత్రుడు ఐన నాంపెల్లి అనిల్ కుమార్ మరియు నిత్య శ్రీ ఉమా ల కళ్యాణం గీసుగొండ ఓంకార్ గార్డెన్ లో ఘనంగా జరిగింది. అనిల్ కుమార్ గత 15 సంవత్సరాలనుండి 108 లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ వివాహానికి ముఖ్య అతిథి గ అత్యవసర సేవల ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్,ఈ ఎం ఈ లు లక్ష్మణ్, రాజు కుమార్ లు హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో పైలట్ లు, ఈ ఎం టి లు, బంధు మిత్రులు పాల్గొన్నారు

## జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీగా నియమితులైన భారత కవి నరేందర్

- శుభాకాంక్షలు తెలిపిన బిబిజె షాద్ నగర్ అధ్యక్షులు వేంకటేష్



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్12:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కోందుర్గు మండలనికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు భారత కవి నరేందర్‌కి రంగారెడ్డి జిల్లా, యువజన కాంగ్రెస్ సెక్రటరీగా నియమితులై సందర్భంగా షాద్ నగర్ బేడ(బుడగ)జంగం సంఘం అధ్యక్షులు వేంకటేష్, స్వామి,జగన్ నాయకులు కలిసి అభినందిస్తూ ఘనంగా శాలువాతో సన్మానించారు. తమ జాతి బిడ్డ ఇంకా ఉన్నంతమైన పదవులు పొంది రాజకీయంలో అంచలంచలుగా ఎదగాలని సంఘం నాయకులు కోరుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.

# కార్పొరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**● పారిశుధ్య సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి ● మంచి నీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి ● వర్షాకాలం కంటే ముందు ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి కావాలి ● వర్షాకాలం కంటే ముందు రాజమండ్రి రహదారి పూర్తి కావాలి ● మున్సిపల్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన మంత్రి**





**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 12:** ఖమ్మం నగర పరిధిలో కార్పొరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కార్పొరేషన్ లో విలీనమైన పంచాయతీలలో కార్మికుల కొరత, త్రాగు నీటి సమస్యలు, ఫాగింగ్ యంత్రాలు, పనిముట్లు లేవని క్షేత్ర స్థాయి నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని, ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మొదటి ప్రాధాన్యతగా పనిముట్లు, ఫాగింగ్ యంత్రాలు కొత్తవి కొనుగోలు చేసి సంబంధిత విలీన ప్రాంతాలకు సరఫరా చేయాలని మంత్రి అన్నారు. ప్రతి డివిజన్ కు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ లు తయారు చేసి సంబంధిత డివిజన్ ఇంజనీర్ అధికారులు, డివిజన్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, ప్రజలు ఉండేలా చూడాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది కొరత ఉందని, అటెండెన్స్ తప్పుగా నమోదు అవుతుందని, నీటి లీకేజీ సమస్యలు వేగంగా పరిష్కారం కావడం లేదని మంత్రి అన్నారు.నగరంలో విద్యుత్ కనెక్షన్లు సంబంధించి దరఖాస్తులు వెంటనే డిస్పోజ్ చేయాలని, అనర్హత ఉంటే వెంటనే ఆ దరఖాస్తుదారులకు తెలియజేయాలని అన్నారు. పార్కు, జంక్షన్ ల నిర్వహణ సరిగ్గా లేదని, దీనిని మరింత మెరుగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని మంత్రి అన్నారు. కుక్కల జనాభా నియంత్రణ ఆపరేషన్ లక్ష్యాలను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ సంస్థల్లో కూడా మొక్కల పెంపకం పర్యవేక్షించాలని అన్నారు.ప్రైవేట్ స్థలాల్లో ఫెన్సింగ్ వేసుకోవాలని, అక్కడ చెత్త చేరడానికి వీలు లేదని, రెండు, మూడు సార్లు నోటిసు ఇచ్చిన తరువాత కూడా యాజమాన్యాల నుంచి స్పందన రాకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, నగరంలో ప్రభుత్వ సంస్థల్లో ముందస్తుగా ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో కూడా ఇంకుడు గుంతల నిర్మాణం జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు.రాబోయే 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని అన్నారు. స్లాటర్ హౌస్ కు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి ఆర్డీవో ను ఆదేశించారు. ఖమ్మంలో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు రావొద్దని, కొత్తగా త్రాగునీటి కోసం ఏ పనులు చేపట్టాలి, అమృత్ క్రింద ఎలా చేపట్టాలి వివరాలతో నివేదిక అందించాలని అన్నారు.ప్రతి డివిజన్ పరిధిలో పారిశుధ్య, త్రాగు నీరు పరిశీలించి రోజు రిపోర్ట్ అందించేలా అబ్జర్వర్లను నియమించుకోవాలని మంత్రి మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా బల్క్ నీటి సరఫరా అందించే ప్రైవేట్ పరిశ్రమలు, సంస్థల వివరాలు అందించాలని అన్నారు. వర్షా కాలం వచ్చే లోపు నగరంలో వరదల నియంత్రణకు చేపట్టాల్సిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.రోడ్లను ఆక్రమిస్తూ ర్యాంపుల నిర్మాణం జరుగుతుంటే సిబ్బంది సైలెంట్ గా ఉండటం ఏంటని మంత్రి ప్రశ్నించారు. రోడ్లను ఆక్రమించి నిర్మాణం జరిగే ర్యాంపులను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. షాపింగ్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్స్, వైన్ షాపుల ముందు వాహనాల పార్కింగ్ విపరీతంగా ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీటిని పరిష్కరించాలని అన్నారు.గంజాయి విక్రయాలు చేసే వారిపై పి.డి యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. మన నగరానికి ఎట్టి పరిస్థితుల్లో గంజాయి, మాదక ద్రవ్యాల సరఫరా రావడానికి వీలు లేదని, యువత భవిష్యత్తు దృష్ట్యా అత్యంత ప్రాధాన్యత అంశంగా డ్రగ్స్ అంశాన్ని పరిశీలించాలని అన్నారు.రాబోయే వర్షాకాలం కంటే ముందు రాజమండ్రి రహదారి పూర్తి కావాలని, దీని కోసం ధంసలాపురం ఫ్లై ఓవర్ తో సహా పూర్తి కావాలని అన్నారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ కు క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చర్యలు చేపట్టామని, ప్రతి వాహనాన్ని జిపిఎస్ ట్రాకర్ ద్వారా మానిటరింగ్ చేస్తున్నామని అన్నారు.ప్రతి డివిజన్ అధికారి పరిధిలో నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నామని అన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్త వేర్వేరుగా వచ్చే విధంగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.పారిశుధ్య సిబ్బంది కేటాయింపు ప్రతి డివిజన్ కు ఒకే విధానంలో కాకుండా శాస్త్రీయ పద్దతిలో చేస్తున్నామని అన్నారు. డివిజన్ ప్రతి స్ట్రెచ్ కు పారిశుధ్య సిబ్బంది విధులను పక్కాగా కేటాయించి, పారిశుధ్య ప్రణాళిక అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.డివిజన్ లో ఎటువంటి చెత్త వస్తుంది గమనించి పారిశుధ్య ప్రొఫైల్ ప్రతి డివిజన్ కు తయారు చేస్తున్నామని అన్నారు. నగరం కార్పొరేషన్ పరిధిలో జ్యూస్ షాపులు, హొటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్, మొదలగు వాణిజ్య కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నాయి, అక్కడి నుంచి ఎటువంటి చెత్త వస్తుంది, రోడ్డుపైన ఆ చెత్త పడకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రతి డివిజన్ లో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను హాట్ స్పాట్ లకు జియో ట్యాగ్ చేసి, ప్రతి నెలా కార్పొరేషన్ పరిధిలో హాట్ స్పాట్ లను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, అక్కడ ముందు ఎలా ఉంది, తరువాత ఎలా ఉందో ఫోటోలు పెడ్తున్నామని కలెక్టర్ తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త సెగ్రిగేషన్ పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ బ్యాన్ అమలు ప్రణాళిక ప్రకారం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. ప్రతి డివిజన్ కు పారిశుధ్య ప్రణాళిక తయారు చేశామని, ప్రతి డివిజన్ కు సంబంధించిన వాటర్ మ్యాన్, లైన్ మ్యాన్, పారిశుధ్య సిబ్బంది వివరాలు సంబంధిత ప్రజలకు తెలిసే విధంగా గోడలపై రాశామని, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించామని, పారిశుధ్య వాహనాల్లో జిపిఎస్ ఏర్పాటు చేసి ఆ వాహనాల మూమెంట్ ను మానిటరింగ్ చేస్తున్నామని అన్నారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుధ్య కంట్రోల్ రూమ్ శుక్రవారం నుంచి ప్రారంభిస్తామని, పారిశుధ్య కార్మికులకు షూస్, మొదలగు సేఫ్టీ మేటిరియల్ సరఫరా చేశామని, పోస్టాఫీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారిశుధ్య సిబ్బంది జీవిత బీమా కల్పనకు చర్యలు చేపట్టామని, పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య సమస్యల నిమిత్తం 5 లక్షల రూపాయల రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేశామని అన్నారు.యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రతి రోజూ 15 నుంచి 20 ఆపరేషన్లు చేస్తున్నామని, కోతులు, పందుల సమస్య పరిష్కారం కోసం సంబంధిత ప్రైవేట్ ఏజెన్సీలతో సంప్రదింపులు జరుగుతున్నా యని, సమస్య ఉన్న వీధిలైట్ల రిప్లేస్మెంట్ కు చర్యలు చేపట్టామని అన్నారు.ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కార్పోరేషన్ కార్పోరేటర్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది

**● అర్హులైన క్రీడాకారులకు రాష్ట్ర జాతీయ స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది ● సీఎం కప్ బహుమతుల ప్రధానోత్సవంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**










**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 12:** క్రీడాకారులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గురువారం దేవరుప్పల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ హై స్కూల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా,ప్రజా పాలనా విజయోత్సవంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ – క్రీడా పోటీల్లో ప్రతిభను కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానోత్సవం చేసిన వేడుకలలో ముఖ్య అతిథులుగా బహుమతులను పాల్గొని బహుమతులను ప్రధానం చేసిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మండల పార్టీ అధ్యక్షులు ఎంమ్మెల్యే యశశ్విని అన్నారు అర్హులైన క్రీడాకారులకు రాష్ట్ర జాతీయ స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు,గతంలో మాదిరి కాకుండా క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పలుమార్గాలు అన్వేషిస్తుందని తెలిపారు,అద్భుత స్పందన క్రీడాకారుల నుండీ ఆటలాల్లో ఊహించిన్నా దానికంటే ఎక్కువ స్పందన వచ్చిందని తెలిపారు,గెలిచిన వారు గెలుపును నిలుపుకోవాలని,ఓడిన వారు గెలుపు కోసం పోరాడాలని అన్నారు, పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చూపాలని తెలిపారుఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల,పీటీలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**● వైద్య రంగానికి రాష్ట్ర సర్కార్ పెద్దపీట**

**● యాసంగిలో ప్రతి ఎకరానికి గోదావరి జలాలను అందించే బాధ్యత నాది**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్12:** లింగాల గణపురం మండల కేంద్రంలోని పి.హెచ్. సి సెంటర్ కు మంజూరైన నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పేదలకు వైద్య సేవలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, దీని ఫలితంగా పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందని అన్నారు.లింగాల గణపూర్ మండల పరిధిలోని ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అవసరమైనప్పుడు అంబులెన్స్?? సేవలు వినియోగమౌతాయని తెలిపారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిష్ణాతులైన వైద్యులను నియమించారని తెలిపారు. ప్రతి పీ హెచ్ సీ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రజలకు కావలసిన మందులు ప్రత్యేకించి మెయిల్, ఫిమేల్ వార్డులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడానికి త్వరలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించుకోబోతున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని ఆస్పత్రికి కేటాయించాలని కోరగా సీఎం రేవంత్ రెడ్డి మంజూరు ఇచ్చారని తెలియజేశారు. వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే నియోజకవర్గం లోని పేద ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మొత్తం తొమ్మిది ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని త్వరలో మరో 3 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. లింగాల గణపురం మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. యాసంగిలో ప్రతి ఎకరానికి గోదావరి జలాలను అందించే బాధ్యత నాదని ఎమ్మెల్యే అన్నారు. అందుకు సంబంధించిన పూడికతీత పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజలు అంబులెన్స్ సౌకర్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి మల్టీ ఆసుపత్రిలో నూతనంగా ప్రారంభమైన దంత వైద్య సేవలు



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్12:** షాద్ నగర్ లోని ఐడిబిఐ బ్యాంక్ కాంప్లెక్స్ (హనుమయ్య కాంప్లెక్స్) లో దంత వైద్య పరీక్షలో నిష్ణాతులైన దంత వైద్యురాలు డా.నిహారిక నూతనంగా డెంటల్ కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు స్థానిక డాక్టర్లు హాజరైయారు.షాద్ నగర్ ప్రజలకు మెరుగైన దంత వైద్య సేవలు తక్కువ ధరలకే అందిస్తానని డాక్టర్ నిహారిక తెలియజేశారు.గత కొన్ని రోజులుగా నాగుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సాయి మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ పేరుతో చర్మ,షుగర్ వ్యాధులకు డా.బి.వి.ఎస్. రామ్ ప్రసాద్ సేవలు అందిస్తున్నారు. అదే విధంగా ఇకనుండి డెంటల్ సేవలు కూడా అందిస్తున్నట్టు తెలిపారు.

# మోడల్ స్కూల్‌లను విద్యాశాఖలో విలీనం చేయాలి

**● నిరసన వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు**

**తొలి అక్షరం/చిట్యాల, డిసెంబర్ 12 :** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల /కళాశాలలో, పి, ఎమ్, టి ఏ, ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ టీచర్ అసోసియేషన్ పిలుపుమేరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు మోడల్ స్కూల్లను విద్యాశాఖలో విలీనం చేయాలని 0 1 0 పద్దు ద్వారా తమకు వేతనాలు చెల్లించాలని నిరసన వ్యక్తం చేశారు.పాఠశాల కళా శాల ప్రిన్సిపాల్ ,మేకల రమేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, నీలం రవీందర్, ధనలక్ష్మి, వాసాల వెంక టేశ్వర్లు, సమీరా,వాణి ఆయేషా, జోష్ణ, శివ, రాజు, శ్రీకాంత్, పాల్గొన్నారు

# గుండెపోటుతో మరణించిన ఆర్మీ జవాన్



**తొలి అక్షరం/ఖానాపూరం, డిసెంబర్ 13:** ఖానాపూరం మండలంలో వేపచెట్టుతండా గ్రామపంచాయతీలోని కోమటిపల్లి తండాలో ఆర్మీ జవాన్ గుగులోతు రమేష్ హార్ట్ ఎటాక్ తో మరణించడం జరిగింది. మృతునికి భార్య లలిత 35 సంవత్సరాలు కుమారుడు పది సంవత్సరాలు కుమార్తె వైష్ణవి ఏడు సంవత్సరాలు 13 సంవత్సరాలుగా ఆర్మీ ఉద్యోగం చేస్తున్న రమేష్ మరణం తండావాసులను దిగ్రాంతికి గురిచేసినాది. మృతుడు ప్రస్తుతం చత్తీస్గడ్ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వహణలో ఉండంగా జవాన్ మృతి చెందడం జరిగింది. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

# మొక్క జొన్న పంట పరిశీలన

**- మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్**

**తొలి అక్షరం/ఖానాపురం, డిసెంబర్ 13:** ఖానాపూర్ మండలంలోని మంగళవారిపేట రాగంపేట గ్రామాలలో మొక్కజొన్న పంటను పరిశీలించి, కత్తెర పురుగు నివారణ రైతులకు సూచించడం జరిగింది.పంట తొలిదశలో రసాయనిక పురుగు మందులు వాడకుండా మిత్రపురుగులను రక్షిస్తే అవి కత్తెర పురుగు పిల్లపురుగులను ఆహారంగా తిని పంటను కాపాడుతాయి. ఇసుక తొమ్మిది పాళ్ళు, ఒక పాలు సున్నం కలిపిన మిశ్రమాన్ని సుడుల్లో వేస్తె పురుగు చర్మం చినిగి మరణిస్తాయి.రసాయనిక పురుగు మందులైన క్లోరోపైర్ఫిస్ 20%ఈసి 500 మి. లీ. లేదా ఇమామెక్టిన్ బెంజోయెట్ 5SG 80గ్రా. లేదా స్పైనోసాడ్ 45ఎస్సి 60ఎం.ఎల్.లేదా లాండా స్థైలోత్రిన్ 20%ఈసి 200మి.లీ.ఒక ఎకరాకు సరిపడే 200 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది.ఈ క్షేత్ర సందర్శనలో మండల వ్యవసాయ అధికారి, భోగ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.